వీవోఏపై దాడిచేసిన వ్యక్తిని శిక్షించాలి

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న వీవోఏలు

వెల్దండ, అక్టోబర్ 27 : మండలం రాచూర్‌లో వీవోఏపై అకారణంగా దాడి చేసిన వ్యక్తిపై వెంటనే కేసునమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు మమత డిమాండ్ చేశారు. ఈ మేరకు వెల్దండ పోలీస్‌స్టేషన్‌లో సంఘం సభ్యులతో కలిసి బాధితురాలు ఆదివారం ఫిర్యాదు చేశారు. శనివారం సాయంత్రం రాచూర్ గ్రామంలో మహిళాసంఘం సమావేశం నిర్వహించామని, ఈ క్రమంలో గ్రామానికి చెందిన కృష్ణయ్య అనే వ్యక్తి మహిళలు ఉన్న సమావేశం వద్దకు వచ్చి స్త్రీశక్తి లోన్ ఎందుకు ఇవ్వడం లేదంటూ దూషిస్తూ కర్రలతో దాడి చేశాడని, అక్కడే ఉన్న సంఘం సభ్యులు అడ్డుగా వారిపై దాడి చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాకు న్యాయం చేయాలని వీవోఏలు పోలీసులను కోరారు.

ఒక్క డీఏతో ఉద్యోగుల్లో అసంతృప్తి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

తిమ్మాజిపేట, అక్టోబర్ 27 : అధికారంలోకి వచ్చిన 15రోజుల్లో ఉద్యోగులకు వుభత్యం మూడు వాయిదాలు విడుదల చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు, అధికారంలోకి వచ్చాక కేవలం ఒక్క వాయిదా (డీఏ) ఇవ్వడంలో అభ్యంతరకరమని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ మండలాధ్యక్షుడు జోగు ప్రదీప్, మాజీ మార్కెట్ డైరెక్టర్ హుస్సేని మాట్లాడారు. ఐదు డీఏలకు ఒక్కటే ప్రకటించడం శోచనీయమన్నారు. ఉద్యోగ జేఏసీతో సీఎం జరిపిన చర్చల తర్వాత కనీసం రెండు డీఏలకు చెల్లిస్తారని ఉద్యోగులు ఆశించారని, వారి ఆశలపై నీళ్లు చల్లుతూ కేవలం ఒక్కటి ప్రకటించడం విచారకరమన్నారు.

సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్, ఇబ్రహీం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి ఎనలేనిది

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఊశన్న

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 27 : విద్యార్థుల అభివృద్ధి ఉపాధ్యాయుల కృషి ఎనలేనిది అని తెలంగాణ ప్రైవేట్ టీచర్ ఫోరం జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు ఊశన్న, జనరల్ సెక్రటరీ ఉశన్న, పర్వతాలు, అజహర్ అన్నారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో టీపీటీఎఫ్ ముందుంటుందన్నారు. ఈ సందర్భంగా గుర్తింపు కార్డులను అందజేశారు. చాలిచాలని వేతనాలతో ప్రైవేట్ ఉపాధ్యాయులుగా పనిచేసి డీఎస్సీ గురుకులంలో ప్రభుత్వ ఉద్యోగం పొందిన రవినాయక్, బాబయ్య, జ్యోతి, మల్లేశంను సన్మానించారు. కార్యక్రమంలో అశోక్‌కుమార్, జేష్ణు, భాస్కర్, కుర్మయ్య, రాంరెడ్డి, ఎల్లయ్య, ఈసా, వెంకటేశ్, అంజి, తులసీరాముడు, లింగమయ్య, రేణయ్య, ప్రశాంత్ నాయక్ పాల్గొన్నారు.

ముమ్మరంగా బీటీ రోడ్డు పనులు

రోడ్డు వేస్తున్న దృశ్యం

బిజినేపల్లి, అక్టోబర్ 27 : మండల కేంద్రంలో బీటీ రోడ్డు పనులు ఆదివారం కొనసాగాయి. మండల కేంద్రాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన డివైడర్ రోడ్డు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. అంబేద్కర్ రహదారి కూడలి నుంచి వనపర్తి వెళ్లే దారిలో అర కిలోమీటరు, హైదరాబాద్ వెళ్లే మార్గంలో అర కిలోమీటరు మేర రోడ్డు పనులను చేపట్టారు. ఏడు మీటర్ల వెడల్పుగా డివైర్‌ను ఏర్పాటు చేసేలా పనులు చేపడుతున్నారు. పనులను ఆర్‌అండ్‌బీ ఏఈ కృష్ణయ్య ఆదివారం పరిశీలించారు.

GSN COLLEGE OF EDUCATION
(Approved by N.C.T.E. – New Delhi and Affiliated to Palamuru University - Mahabubnagar)
Achampet, Nagarkurnool Dist., Telangana. Ph.No.9490996590
COLLEGE CODE: GSNA
B.Ed SOPT ADMISSION (LEFT OVER SEATS) FOR THE ACADAMIC YEAR 2024-25
All the 54 candidates who are allotted by conviner **TS Ed-CET 2024** have been reported to the college. The remaining 21 seats will be filled with the eligible candidates in **SPOT Admissions by 30-10-2024** in the college Premises.
NOTE:- 21 seats are not alloted to our college from TS Ed-CET-2024. Therefore total vacant seats are 21.
- Correspondent

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 8008345353.
MBNR-NT-98842

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- **కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాణరెడ్డి**
- **స్పోర్ట్స్‌మీట్ ప్రారంభం**

స్పోర్ట్స్‌మీట్ ప్రారంభించిన మాట్లాడుతున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి.

కల్వకుర్తి, అక్టోబర్ 27 : క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని జ్యోతి భాపూలే బీసీ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న అండర్ 14,19 విభాగాల స్పోర్ట్స్‌మీట్‌ను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అంతకుముందు వారికి విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. స్పోర్ట్స్‌మీట్‌ను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యతోపాటు క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రావీణ్యత సాధించాలని సూచించారు. క్రీడల్లో రాణిస్తూ రాష్ట్ర, దేశ, అంతర్జాతీయస్థాయిలో రాణిస్తూ దేశానికి గొప్ప పేరు తీసుకురావాలని విద్యార్థినులకు పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాలలోని వంటగదిని పరిశీలించారు. ఆహారనాణ్యతను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్‌సీవో వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు నాగమణి, దమయంతితో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

మహదేవునిపేటలో పట్టపగలు చోరీ

బిజినేపల్లి, అక్టోబర్ 27 : మండలంలోని మహదేవునిపేటలో ఇద్దరు అన్నదమ్ముల ఇండ్లలో పట్టపగలే గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన ఘటన చోటుచేసుకున్నది. మహదేవునిపేటకు చెందిన పెద్దమార్కండేయ ఇంట్లో 2.5 తులాల బంగారం, రూ.20వేల నగదు, బాలస్వామి ఇంట్లో తులం బంగారం, రూ.20వేల నగదుతో పాటు బంగారు ఆభరణాలు, ఇతర సామగ్రి ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. మధ్యాహ్న సమయంలో కుటుంబ సభ్యులు పొలం పనులకు వెళ్లగా, గుర్తు తెలియని వ్యక్తులు గడ్డపారతో తాళం బద్దలు కొట్టి బీరువాను ధ్వంసం చేసి సామగ్రిని ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కొనిదర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

మదనగోపాలస్వామి ఆలయాలభివృద్ధికి కృషి చేస్తా

- **ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి జితేందర్‌రెడ్డి**

మదనగోపాలస్వామిని దర్శించుకుంటున్న జితేందర్‌రెడ్డి

పెంట్లవెల్లి, అక్టోబర్ 27 : మండలంలోని జటప్రోలులో మదనగోపాలస్వామి ఆలయాన్ని ఆదివారం ఢిల్లీలో రాష్ట్రప్రభుత్వ అధికార ప్రతినిధి జితేందర్‌రెడ్డి పర్యవేక్షించి రుక్మిణి, సత్యభామ సమేత మదనగోపాలస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జటప్రోల్ పర్యాటక రంగానికి అనువైన ప్రదేశమన్నారు. ఆలయంలో పర్యాటకులను ఆకట్టుకునే శిల్పసంపద అపురూపమన్నారు. ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు పూర్ణకుంభతో జితేందర్‌రెడ్డికి మర్యాద పూర్వకంగా ఆలయంలోకి స్వాగతించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం కొల్లాపూర్ మండలంలోని సోమశిల పుణ్య క్షేత్రాన్ని సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం కృష్ణానదిలో లాంచీలో కొద్ది సేపు విహరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోవింద్‌గౌడ్, మాజీ వైస్‌ఎంపీపీ భీంరెడ్డి, నాయకులు రామన్ గౌడ్ చిన్న శ్రీను, నాగిరెడ్డి, ఈవో జైపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రకటనపై హర్షం

భోగ మహేశ్వరంలో ఆలయ నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 27 : సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన నాగర్‌కర్నూల్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలోని బీఆర్ అంబేద్కర్ ప్రజా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అచ్చంపేట నియోజకవర్గం నుంచి 6మండలాల్లోని గ్రామాలను డెవలప్‌మెంట్ అథారిటీలో కల్పినందుకు అచ్చంపేట నియోజకవర్గం, జిల్లాప్రజల పక్షాన డీసీసీ అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, మార్కెట్‌కమిటీ చైర్మన్ మల్లేశ్, ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి, గోపాల్‌రెడ్డి, రఘురాం, రామనాథం, నర్సయ్య యాదవ్, ఖాదర్, డైరెక్టర్ పవన్ పాల్గొన్నారు.

ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 27 : ఉమామహేశ్వరాల యాన్ని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ దర్శించుకొని అమ్మవారికి కుంకుమార్చన, పరమశివుడికి అభిషేకం చేశారు. అనంతరం ఆలయానికి దాతలు అందించే విరాళాలు కర్మన్‌ఘాట్‌లోని ఆలయం మాదిరిగా బుకింగ్ కౌంటింగ్, ఆన్‌లైన్ సిస్టమ్ తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. భోగమహేశ్వరం పంచలింగాల కల్యాణ మండపం నిర్మాణానికి మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యాటకశాఖ ద్వారా రూ.50లక్షలు అదనపు పనులను మంజూరు చేస్తు ఉత్తర్వులను జారీ చేశారని తెలిపారు. ఎండోమెంట్ సీజీఎఫ్ గ్రాంట్ ద్వారా ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు చేస్తూ దేవదాయశాఖ ఉత్తర్వులను జారీ చేసిందన్నారు. భోగమహేశ్వరం నుంచి కొండపైకి మెట్లమార్గంలో 40ఫీట్ల ఎత్తులో రూ.15లక్షల వ్యయంతో పరమ శివుని విగ్ర ప్రతిష్ఠకు దాత ముందుకొచ్చారన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి, ఈవో శ్రీనివాసరావు, వినోద్‌కుమార్, పవన్‌కుమార్, మత్రు, వెంకటయ్య, సంబుశోభ, వెంకటరమణ,అర్చకులు వీరయ్యశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవసభకు తరలిన మాలమహానాడు నేతలు

కొల్లాపూర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాలలు

అచ్చంపేట టౌన్/చారకొండ/పెంట్లవెల్లి/ఊర్కొండ/ పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 27 : జిల్లాలో అన్ని మండలాల నుంచి నాగర్‌కర్నూల్‌లో ఆదివారం నిర్వహించిన మాలల ఆత్మ గౌరవ సభకు మాలలు భారీగా తరలి వెళ్లారు. ప్రధానకూడలి నుంచి భారీర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పటాకులతో సందడి చేశారు. ఎస్సీ వర్గీరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేసే వరకు ఎలాంటి ఉద్యమం చేస్తామని పలువురు హెచ్చరించారు.

ఎన్‌పీఆర్డీ రాష్ట్ర కమిటీలో ఇద్దరికి చోటు

వంగూరు, అక్టోబర్ 27 : ఎన్‌పీఆర్డీ రాష్ట్ర కమిటీలో మండలంలోని తిప్పారెడ్డిపల్లికి చెందిన గౌతం, అన్నారం గ్రామానికి చెందిన బాలీశ్వర్‌కు చోటు దక్కినట్లు వారు ఆదివారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర అఫీస్‌బేరర్, రాష్ట్రసహాయ కార్యదర్శిగా బాలీశ్వర్, రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యుడిగా గౌతంను నియమించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.

వెల్దండలో పదచలనం

వెల్దండ, అక్టోబర్ 27 : మండల కేంద్రంలో ఆదివారం రాష్ట్రీయ స్వయం సేవక్‌సంఘ్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పదచలనం, బాలుర ఉన్నత పాఠశాల నుంచి ప్రధాన రహదారి వరకు భారీర్యాలీ నిర్వహించి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కృష్ణయ్య, బాలస్వామి, లక్ష్మారెడ్డి, సురేశ్‌రెడ్డి , రాజేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఘనంగా సీపీఎం మహాసభ

వంగూరు, అక్టోబర్ 27 : సీపీఎం మండల ఆరో మహాసభ ఆదివారం వంగూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలతో కలిసి ఉద్యమం చేయాలన్నారు. పార్టీ అభివృద్ధికి మండల కమిటీ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బాలస్వామి, ఆంజనేయులు, శివరాములు, ఝాన్సీతో పాటు పలువురు పాల్గొన్నారు.

మహాసభలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి పర్వతాలు

వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడిగా శర్మ

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 27 : విశ్వ హిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పీవీ శర్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీహెచ్‌పీ రాష్ట్ర పెద్దలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. పీవీ శర్మ కవి, గాయకుడు నిరంతర సేవా నిరతుడన్నారు. అనంతరం శర్మ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సుధాకర్, నరేంద్ర, శివయ్యగౌడ్, వేణుగోపాల్, సంభు వెంకటరమణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఐకాం ప్రతినిధిగా ఆశీర్వాదం

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 27 : తూడుకుర్తి ఎంబీ చర్చ్ కమిటీ ఆధ్వర్యంలో ఐకాం ఇంటర్నేషనల్ కమ్యూనిటీ ఆఫ్ మెన్నోనైట్ బ్రదరన్ చర్చ్ తెలంగాణ నుంచి ప్రతినిధిగా ఎన్నికై రెవరెండ్ ఐపీ ఆశ్వీరాదాన్ని ఆదివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెవరెండ్ డీఎన్ పురుషోత్తం, బీఎన్ హోషయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ రెవరెండ్ ఐపీ ఆశ్వీరాదం ఐకాంకు ఆసియా ప్రతినిధిగా ఎన్నిక కావడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో తూడుకుర్తి ఎంబీ చర్చ్ కమిటీ సభ్యులు, పాస్టర్లు వందనం, జేవియర్ పాల్గొన్నారు.

రెవరెండ్ ఆశీర్వాదాన్ని సన్మానిస్తున్న దృశ్యం

ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 27 : 1997-98 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న అచ్చంపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అచ్చంపేట పట్టణంలోని పటేల్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా అచ్చంపేటలో జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో 2005-06 విద్యాసంవత్సరంలో పదోతరగతి పూర్తి చేస్తున్న విద్యార్థినులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హెచ్ఎం అనసూయ దేవి, ఉపాధ్యాయులు వీరబ్రహ్మం, కృష్ణయ్య గౌడ్, భారతి, రమాదేవి, అనిత, మధు, కవిత కుమారి, సుజాత, జగదీశ్వర్‌రెడ్డి, రఘుపతిరావు, విష్ణుమూర్తి, మోహన్‌రెడ్డిలు హాజరయ్యారు. శాలువాకప్పి సన్మానించారు. పూర్వవిద్యార్థులు లింగం, హాజీ, భాషా, ప్రేమ్‌కుమార్, ఖాజా, మేయర్ రఫి, నర సింహ, శేఖర్ పాల్గొన్నారు.

2005-06 బ్యాచ్ ఆత్మీయసమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

1997-98 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

29న చిత్రలేఖనం పోటీలు

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 27 : లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీన చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వెంకటేశ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ఆడిటోరియంలో " PEACE WITHOUT LIMITS" అనే అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అచ్చంపేట పట్టణ అన్ని హైస్కూల్ విభాగంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు, ప్రతిపాఠశాల నుంచి ఇద్దరు లేదా ముగ్గురు విద్యార్థులు మాత్రమే అనుమతి ఉంటుందని, విద్యార్థులు A3 సైజు పేపరు మీద మాత్రమే డ్రా చేయాలని, ఒక విద్యార్థి ఒక పోస్టర్ మాత్రమే సమర్పించాలని, డ్రాయింగ్‌కు సంబంధించిన మెటీరియల్‌ను విద్యార్థులే తెచ్చుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు.

పోతెపల్లి రోడ్డుకు మరమ్మతులు

రోడ్డుకు మరమ్మతులు చేయిస్తున్న మాజీసర్పంచ్ ఎడ్మ వెంకట్‌రెడ్డి

వెల్దండ, అక్టోబర్ 27 : మండలంలోని పోతెపల్లి మాజీసర్పంచ్ ఎడ్మ వెంకట్‌రెడ్డి పోతెపల్లి– తాండ్రరోడ్డుకు మరమ్మతులు చేయించారు. రోడ్డుకు ఇరువైపులా చెట్టు ఏపుగా పెరిగి ప్రమాదకరంగా మారాయి. దీంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని గమనించిన మాజీసర్పంచ్ ఆదివారం సొంతఖర్చులతో జేసీబీని ఏర్పాటు చేసి చెట్లను తొలగించారు. కార్యక్రమంలో నాయకులు రవిగౌడ్ తదితరులు ఉన్నారు.

సొంత ఖర్చుతో రోడ్డు మరమ్మతు

రోడ్డుపై మొరంతో గుంతలను పూడ్చుతున్న దృశ్యం

తిమ్మాజిపేట, అక్టోబర్ 27 : మండల కేంద్రం నుంచి నేరళ్లపల్లికి వెళ్లే బీటీ రోడ్డు పూర్తిగా గుంతలమయం కావడంతో మరమ్మతులు చేపట్టాలని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి టీజీఎస్‌ఆర్టీసీ స్టాక్ పాయింట్ రోడ్డు మరింత అధ్వాన్నంగా మారింది. ప్రతి రోజూ వందలాది వాహనాలు స్టాక్ పాయింట్‌కు మద్యం కోసం వచ్చి వెళ్తుంటాయి. గుంతలతో ఇబ్బందిగా మారింది. దీంతో మద్యం ట్రాన్స్‌పోర్టర్లు తామే మరమ్మత్తులు చేపడుతామని చందాలు వేసుకొని రూ.20వేలు జమ చేసి, గురువారం మరమ్మతు చేయించారు. తాత్కాలికంగా పనులు చేపడుతున్నామని, అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరారు.

ఎస్సైకి సన్మానం

చారకొండ, అక్టోబర్ 27 : మండల ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శంషుద్దీన్‌ను ఆదివారం సిరుసనగండ్ల కాంగ్రెస్ నేతలు సురేందర్ రెడ్డి, నారాయణ్‌సందీప్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, సిద్ధార్థరెడ్డి, చెన్నయ్య, నల్లరాజులు మర్యాదపూర్వకంగా కలిసి ఎస్సైకు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

నేడు ధాన్య కొనుగోలు కేంద్రం ప్రారంభం

చారకొండ, అక్టోబర్ 27 : మండల కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన 500మెట్రిక్ టన్నుల సామర్థ్యం గోదాంతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రానికి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి సోమవారం రానున్నట్లు సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్‌ఆదివారం ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి పీఏసీఎస్ డైరెక్టర్లు, అధికారులు, రైతులు హాజరుకావాలని ఆయన కోరారు.

ఆర్థికసాయం అందజేత

చారకొండ, అక్టోబర్ 27 : మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన జంతుక సైదులు అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం నేతలు పరామర్శించి, ఓదార్చారు. బాధిత కుటుంబానికి రూ.10 వేలు అందజేశారు.

ఊర్కొండలో..

ఊర్కొండ, అక్టోబర్ 27 : మండలంలోని బొమ్మరాజుపల్లికి చెందిన యాదయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. విషయం తన అనుచరుల ద్వారా తెలుసుకున్న జిల్లా బీజేపీ నాయకులు జనార్దన్‌రెడ్డి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ రూ.5వేలు పంపించారు. వారితో పాటు గ్రామ బీజేపీ నాయకులు 50కిలోల బియ్యం అందజేశారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 27 : మండలంలోని చిన్నకొత్తపల్లిలో గ్రామ వార్డు సభ్యుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి గ్రామ సింగిల్‌విండో డైరెక్టర్ సాయిరావు రూ.5వేల, 50కిలోల బియ్యాన్ని మృతుడి కుటుంబానికి ఆదివారం అందజేశారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

చారకొండ, అక్టోబర్ 27 : కేంద్రంలో మోదీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి లావణ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు శాంతిగూడెంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఇంటింటికీ తిరిగి నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కిరణ్‌గౌడ్, నాయకులు కన్నా, పవన్, రవినాయక్ పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా యువకుడు మృతి

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 27 : మండలంలోని కల్వకోలు గ్రామంలో ఓ యువకుడు అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కల్వకోలుకు చెందిన పట్నం శివ(21) అనే యువకుడు గ్రామంలో అనుమానాస్పదంగా ఆదివారం మృతి చెందాడు. తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై సతీశ్ తెలిపారు.